క్లుప్తంగా

బీజేపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూర నర్సయ్యగౌడ్

శాలిగౌరారం: మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బీజేపీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ రైతు సంఘం మండల అధ్యక్షుడు, శాలిగౌరారం మాజీ ఉప సర్పంచ్ గోదల సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి నిమ్మల సురేశ్‌లతో పాటూ పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ మండల అధ్యక్షుడు జమ్ము రమేశ్ నేతృత్వంలో మంగళవారం హైదరాబాద్‌లో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీకి చెందిన ప్రతిఒక్కరూ అహర్నిశలు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో గిరగాని యాదగిరి, చాడ శ్యాంసుందర్‌రెడ్డి, ఆలేటి నరేశ్, ఎరుకల గణేశ్, గొంగిడి రమేశ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదరిక నిర్మూలన



నియామక పత్రం అందజేస్తున్న జానయ్య

మునుగోడు: బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తేనే దేశంలోని పేదరికం పూర్తిగా నిర్మూలించవచ్చని బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మీదేవిగూడెంలో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన బూత్ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జానయ్య మాట్లాడుతూ పదేళ్లుగా ప్రధాని మోదీ పేదరిక నిర్మూలన కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ సమావేశంలో మాదగోని నరేందర్ గౌడ్, కంభంపాటి నర్సింహ, పందుల యాదయ్య, కొంపల్లి వెంకన్న, జీడిమెట్ల రమేష్, బీసం రాకేష్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహాలక్ష్మి

మర్రిగూడ: శ్రీ మహాలక్ష్మీ మీసేవ, కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం మర్రిగూడలో పలుచోట్ల కేవీఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు కొడాల వెంకట్‌రెడ్డి తన కూతురు మహాలక్ష్మీతో కలిసి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో పలు ప్రాంతాల నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు



నకిరేకల్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు



నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ..



నల్లగొండ టౌన్: ఉగాది పచ్చడి అందజేస్తున్న వికాస తరంగిని సభ్యులు



చిట్యాల : మున్సిపల్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి



కట్టంగూర్ : ఆంజనేయస్వామి ఆలయంలో పంచాంగాన్ని చదివి వినిపిస్తున్న పూజారి

రామగిరి(నల్లగొండ): ఉగాది పర్వదినం సందర్భంగా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డితో కలిసి భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం కవులను గాయకులను సన్మానించారు. కంచర్ల సోదరులు మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మండల అధ్యక్షులు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, కౌన్సిలర్లు యామా కవితాదయాకర్, మారగోని గణేశ్, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు, రావుల శ్రీనివాస్‌రెడ్డి చకిలం వేణుగోపాలరావు, ఎంపీటీసీ, ఉట్కూరు సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఉగాది పంచాంగం ఆవిష్కరించిన గుత్తా

ఉగాది పండుగ సందర్భంగా శ్రీ వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పంచాంగాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం నల్లగొండలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి వేదాంతం శ్రీనివాసచార్యులు, కోశాధికారి భాస్కరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పచ్చడి పంపిణీ

నల్లగొండ టౌన్ : క్రోధి నామ సంవత్సరం సందర్భంగా మంగళవారం వికాస తరంగిణి ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సఖీ సెంటర్ నిర్వాహకురాలు మునగాల సునీతరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, యరమాద సుజాత, నాగిరెడ్డి, శ్రీదేవి, శిరీష్, హరికృష్ణ, విజయ, అండాలు, శ్రీకాంత్, రాజు, గణేశ్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : పట్టణంలో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీక్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో ఉగాది పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని షిర్డీ సాయిబాబా, శివాలయం, కనకదుర్గ, వేంకటేశ్వర స్వామి, పద్మశాలి భవన్, ఆఫీసర్స్ క్లబ్‌లలో పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ఆలయాల్లో పండితులు లక్ష్మీనర్సింహశాస్త్రీ, పగిడిమర్రి వెంకటేశ్వరశర్మ, జిగురు లక్ష్మీనర్సింహమూర్తి పంచాంగం వినిపించారు. శివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పంచాంగ శ్రవణం పుస్తకాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో శివాలయం, కనకదుర్గ ఆలయాల చైర్మన్లు ఉప్పల రమేష్, బ్రహ్మదేవర పద్మావతి, సాయి ఆలయ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలను మంగళవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీసాయి మణికంఠ ఆలయంలో పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో పూజారి రామడుగు శ్రీనివాసశర్మ, ఆంజనేయస్వామి ఆలయంలో పూజారి పెండ్యాల శివప్రసాద్‌లు పంచాంగం చదివి వినిపించారు.

చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో..

చిట్యాల: మండలవ్యాప్తంగా ఉగాది వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకున్నారు. చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక శివాలయంలో ఉగాది పంచాంగ శ్రవణాన్ని ఆలయ అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెలిమినేడు బీజేపీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు అంశల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : ఉగాది పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో అర్చకుడు జానకిరామశర్మ, కృష్ణమాచార్యులు, నర్సింహాచార్యులు, చెర్వుగట్టు ఆలయంలో పోతులపాటి రామలింగేశ్వరస్వామి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం చేశారు. ఎంపీటీసీ పాశం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నేతగాని కృష్ణ, దూదిమెట్ల స్రవంతి, వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాస్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, రమేష్, నవీన్‌రెడ్డి, నర్సిరెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: మండలంలో ఉగాది పర్వదినం వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో పురోహితుల ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ధర్మకర్తలు శేషభట్టర్ నర్సింహాచార్యులు, పురోహితులు రామడుగు వెంకటరామశర్మ నేతృత్వంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, జమ్ము రమేశ్, బట్ట వీరబాబు, కూతాటి సోములు, బుడిగె శ్రీనివాసులు, తాందారు సత్తయ్య, లక్ష్మయ్య, వెంకన్న, చంద్రయ్య, భిక్షం, సైదులు, సతీష్ పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు మంగళవారం ఉగాది వేడుకలను జరుపుకున్నారు. సాయంత్రం పలు ఆలయాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు.

చండూరు, గట్టుప్పల్ మండలాల్లో..

చండూరు: గట్టుప్పల్, చండూరు మండలాల పరిధిలో మంగళవారం ఉగాది పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గట్టుప్పల్ మండల కేంద్రంలోని శివాలయ దేవస్థానంలో బ్రహ్మశ్రీ మాడ కృష్ణమూర్తి శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మునుగోడులో..

మునుగోడు: మండల వ్యాప్తంగా ప్రజలు మంగళవారం ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లోని కూడళ్లలో పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం సమయంలో ఆలయాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు.

మర్రిగూడలో..

మర్రిగూడ: ఉగాది పర్వదినాన్ని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు చెరుకు శ్రీరాములుగౌడ్ స్థానికులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం నిర్వహించారు.



నల్లగొండ : పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి



గట్టుప్పల్ మండల కేంద్రంలో పంచాంగ శ్రవణం



మర్రిగూడ: ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న చెరుకు శ్రీరాములుగౌడ్



నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో పంచాంగం వినిపిస్తున్న అర్చకుడు



శాలిగౌరారంలో..



మునుగోడులో..



నల్లగొండ పట్టణంలోని గాంధీ పార్కులో..

పోస్టర్ విడుదల

చిట్యాల: వెలిమినేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న శ్రీరామనవమి ఉత్సవాల ప్రచార పోస్టర్‌ను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంశల విష్ణు, కర్నాటి నర్సింహారెడ్డి, అంతటి నర్సింహగౌడ్, వెల్లి రాఘవరెడ్డి, దేశబోయిన నర్సింహ, అంతటి రాజు, అంశల అనిల్‌కుమార్, అంతటి ప్రశాంత్‌గౌడ్, గోలి నరేష్, అంశల అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చండూరు : మున్సిపల్ కేంద్రంలోని కాళికాదేవి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నిర్వహించనున్న ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంకోజు బ్రహ్మం కోరారు. ఉత్సవ కరపత్రాలను మంగళవారం ఆలయంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బ్రహ్మచారి, కార్యదర్శి అమృతాచారి, సహాయ కార్యదర్శి సంకోజు సత్యనారాయణ, కోశాధికారి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్‌గా తేజ

మర్రిగూడ: బీజేపీ సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన పానగంటి తేజ నియమితులయ్యారు. ఈమేరకు బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ మంగళవారం తేజకు నియామకపత్రం అందజేశారు.

అపోహలను నమ్మొద్దు

చండూరు: మున్సిపాలిటీ కేంద్రంలో అభివృద్ధి పనులు ఆగిపోయాయనే అపోహలను ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక ముఖ్య నాయకులతో కలిసి వారు చండూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతోనే మునుగోడు నియోజకవర్గానికి రూ.570 కోట్లు వచ్చాయని గుర్తుచేశారు. టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల పనుల్లో కొంత ఆటంకం ఏర్పడిందని, త్వరలోనే అన్ని గాడిన పడతాయి అన్నారు. చండూరు పట్టణాన్ని రోల్ మోడల్‌గా మారుస్తానని ఇప్పటికే ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఎన్నికల కోడ్ తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీయనుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దోటి సుజాత వెంకటేష్, ఎంపీటీసీ పల్లె వెంకన్న, మాజీ సర్పంచులు కోడి గిరి బాబు, కలిమికొండ పారిజాత జనార్దన్, నల్లగంటి మల్లేష్, నాయకులు కావలి ఆంజనేయులు, డాక్టర్ కోడి శ్రీనివాసులు, కట్ట భిక్షం, బొమ్మరబోయిన సైదులు, ఇరిగి వెంకటేశం, అశోక్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

కేతేపల్లి : దైవ ప్రార్థనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని గుడివాడ గ్రామంలో నిర్వహించిన ఎల్లమ్మ పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్‌కే లతీఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కవులు, కళాకారులకు సన్మానం

ఉగాది పర్వదినం పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం సామాజిక కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం కవులు, వివిధ రంగాల కళాకారులను ఘనంగా సన్మానించారు. -రామగిరి(నల్లగొండ)



పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను సన్మానిస్తున్న కవులు, రచయితలు



సుందర దేశికులు (పద్యసాహిత్యం)



మునాసు వెంకట్ (వచన కవిత్వం)



భూతం ముత్యాలు (నవల/కథ)



స్కైబాబా (మైనార్టీ సాహిత్యం)



రావిరాల నర్సయ్య (సేవారంగం)



గుర్రం మేఘన (చిత్రకళారంగం)



పెన్నా మోహనశర్మ (పంచాంగకర్త)



నవీన్‌కుమారాచార్యులు (ప్రధాన అర్చకుడు)



బైరెడ్డి కృష్ణారెడ్డి



అద్దంకి లక్ష్మయ్య



కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి



గండూరి లక్ష్మీనారాయణ



గజవెల్లి సత్యం



దీకొండ వెంకటేశ్వర్లు



కల్వకొలను పద్మకుమారి



మోత్కూరి శ్రీనివాస్



ఎన్. భీమార్జున్‌రెడ్డి



ఎర్ర దైవాదీనం



రాపోలు వెంకటేశ్వర్లు



ఎం.యాదగిరిరెడ్డి



పురుషోత్తమచార్య



చిన్న భిక్షమయ్య



పున్న అంజయ్య

నర్రా రాఘవరెడ్డి ఆశయాలను కొనసాగించాలి



చిట్యాల: నర్రా రాఘవరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చెరుపల్లి సీతారాములు

నకిరేకల్ : నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

తిప్పర్తిలో..

కేతేపల్లిలో..

చిట్యాల: నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి ఆశయాలను సీపీఎం నాయకులు కొనసాగించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాలలో సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నర్రా రాఘవరెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని వట్టిమర్తి గ్రామంలో నర్రా రాఘవరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్య, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, యాదయ్య, రాచకొండ శ్యాంసుందర్, బూరుగు శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవన్‌లో సీపీఎం నాయకులు మంగళవారం నర్రా రాఘవరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, భిక్షం, గణేశ్, జంజిరాల సైదులు, అకిటి లింగయ్య పోకల శశిధర్, మంగమ్మ, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, సంకోజు శరత్, మైల సైదులు, బైరు కాశీరాములు, కన్నెబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని నకిరేకల్‌లో మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాళ ప్రమీల పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు వంటెపాక వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, యానాల కృష్ణారెడ్డి, సాకుంట్ల నర్సింహ, ఏర్పుల తాజేశ్వర్, ఆకుల భాస్కర్, ఆదిమల్ల శ్రీను, వంటెపాక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి నూర్దు మారయ్య, కోట లింగయ్య, చెవుగోని నాగయ్య, వంగూరి వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం నాయకులు ఘనంగా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, జాల రమేష్, కట్ట బక్కయ్య, చెరుకు రమేష్, చెరుకు శ్రీను, పొడిచేటి లింగయ్య, వెంకన్న, రాజు, పల్స రాజు పాల్గొన్నారు.

శాలిగౌరారం: నర్రా రాఘవరెడ్డి వర్ధంతిని మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మక్క బుచ్చిరాములు, కల్లూరి లింగయ్య, డెంకల లింగయ్య, సిరుపంగి అంజి, బల్లెం వెంకన్న, పెరుమాండ్ల శ్రీను, గుండ్ల అంజయ్యలు పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం

స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

చిట్యాల: పట్టణంలోని మల్లన్నగుట్టపై శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం ఏళ్ల వంశస్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించారు. శ్రీ మల్లికార్జున స్వామి-కేతమ్మ ఉత్సవ విగ్రహాలకు వైభవంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివారి అగ్నిగుండాలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. వేడుకల్లో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏళ్ల వంశస్తులు, పలువురు యాదవ సంఘం ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

శాలిగౌరారం: ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తావద్ద ఎస్ఎఫ్ఐ జెండాను ఎగురవేసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోడంగి మహేశ్, వేముల కిరణ్‌కుమార్, కట్టకుంట్ల రమేశ్, అన్నెబోయిన అనిల్, సాయిగణేశ్, సాయి, శేఖర్, కిశోర్, శివ, మనోజ్, ఇబ్రహీం, సాయికుమార్, అనిల్, వినయ్, గణేశ్, సందీప్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.